# నవోదయ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ, ఆర్డీవో



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 13

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం నవోదయ పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోబడ్డాయి.

# ఘనంగా భారతీయ భాషా ఉత్సవ్



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 13

కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలంలోని మహమ్మదాపురం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త సుబ్రహ్మణ్య భారతి జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాలలో భాషా మేళ ఉత్సవం ఏర్పాటు చేయటం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ సుబ్రహ్మణ్య భారతి గారి జీవిత చరిత్రను, స్వాతంత్ర్య పోరాటంను, సంఘసేవను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భారతీయ సంస్కృతీ వస్త్రధారణ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి కాపునాడు నేతగా వెలుగోలు కాశీ



పొదిలి, పెన్‌పవర్ డిసెంబర్ 13

పొదిలి కాపునాడు పట్టణ శాఖ అధ్యక్షులుగా వెలుగోలు కాశి నియమితులయ్యారు. శనివారం నాడు ఒంగోలు కాపునాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాశీ ని వదిలి పట్టణ శాఖ కాపునాడు అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా పలువురు కాపునాడు నాయకులు మాట్లాడుతూ పొదిలి ప్రాంతంలో కాపునాడు అభివృద్ధికి కాశి గట్టి కృషి చేస్తారని వారు ఆకాంక్షించారు. అలాగే పొదిలి పట్టణ కాపునాడు నూతన అధ్యక్షులు వెలుగోలు కాశి నీ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు పి మల్లికార్జున రావు, డి. పిచ్చయ్య నాయుడు, బండారు సురేష్, సిహెచ్ సుధాకర్, జి నారాయణ, ఎన్. నిర్మల, టి కృష్ణవేణి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరీ దేవి చండీహోమంలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 13

గిద్దలూరు పట్టణం, రేడియో బావి సెంటర్ లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి నిర్వహించిన చండీహోమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. డిసెంబర్ 15 న సోమవారం భవాని దీక్షదారులు ఇరుముడి సందర్భంగా 3రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చండీహోమంలో పూర్ణాహుతిని సమర్పించారు.. అనంతరం ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు.



# డిజెఎఫ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 13




ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక ఓల్డ్ రిమ్స్ ప్రాంగణంలోని జేడీ శీలం భవన్ ఆవరణంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అతిథిగా నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.ఆత్మీయ అతిథులుగా టిడిపి నాయకులు అధ్యక్షులు రాజ్ విమల్, ప్రముఖ న్యాయవాది నూక తోటి రవికుమార్, డి పి ఆర్ ఓ దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఏసుప్రభు జన్మ మానవుని పాపం నుంచి రక్షించుటకోసమే జరిగిందని చెప్పారు.ఏసుప్రభు ప్రేమ, శాంతి సేవ గుణాన్ని ప్రతీకగా కొలుస్తారన్నారు. అనంతరం రాజ్ విమల్ మాట్లాడుతూ యేసు ప్రభువును ప్రజలు,విశ్వాసులు పరమ భక్తీ భావంతో క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో ప్రతి చర్చిలో భక్తి భావంతో ఏసుప్రభు ఆరాధనతో పాటు ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు.డిపిఆర్ఓ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాపం,పరిహారం, స్వేచ్ఛ, శాంతి, ప్రేమ అనురాగాలకు ఏసుప్రభు గొప్ప శాంతి సందేశాన్ని ప్రపంచానికి చెప్పారని బైబిల్ లో ఉన్నట్లు దుర్గాప్రసాద్ అన్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది నూక తోటి రవికుమార్ మాట్లాడుతూ క్రెడిట్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ నిర్వహించడం శుభ పరిణామం తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి వృద్ధులకు దుప్పట్లు, చీరలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆంధుల పాఠశాలలోని పిల్లలు పాల్గొని క్రిస్మస్ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మంకాల రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బొద్దు శ్రీనివాసరావు, పైనం సురేంద్ర, షేక్ నాసిర్, గద్దల శివాజీ,లంక రాజు, ఎం బెంజమిన్, నుకతోటి శరత్, తెలగతోటి భారత్,జాన్ బాబు,సీనియర్ పాత్రికేయులు భక్తవత్సలం, వే టు న్యూస్ సలాం, ఆర్కే న్యూస్ రత్నకుమార్, కళాంజలి సుబ్బరావు, సంజీవ్రజు, ఎలీషా, యోహాను, ఆనంద్ కాలేషా,పల్నాటి సాక్షి కిరణ్, ఎంఎస్ 9 సూరజ్,తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 13



ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టు తిరిగి వేసారి పోకూడదని ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గటీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలొ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలొ అయన పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత్రుత్వంలో ప్రజల అన్ని రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గతంలో ప్రజలు తమ పనులకోసం కార్యాలయాల చుట్టు తిరిగేవారని, వైస్సార్సీపీ ప్రభుత్వంలో లంచాలు ఇవ్వనిదే పనులు జరిగేవికాదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని, అధికారులు ప్రజలకు జవాబుదారి తనంగా ఉండేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలొ పుల్లలచెరువు మాజీ మండల అధ్యక్షులు శనగ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, నాయకులు వేగినాటి శ్రీనివాస్, తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం,షేక్ మస్తాన్ వలి, కందుల నారాయణరెడ్డి, పాలడుగువెంకట కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రాంబాబు రక్తదానం



ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 13

మహిళకు ఆపరేషన్ సమయంలో అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన యక్కలి రాంబాబు రక్తదానం చేసి ఆదుకున్నారు. మండలంలోని గడ్డమీదపల్లె గ్రామానికి చెందిన పోటెల్లా కోటేశ్వరి రక్తం అవసరం కావడంతో ముస్లీమ్ యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ పిలుపుతో రక్తదానం చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ సామజిక సేవా కార్యక్రమాలలో ముందుండే రాంబాబు గతంలో కూడా మూడు సార్లు రక్తదానం చేసారని అన్నారు. యువతరం రక్తదాన కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని, రక్తదానంప్రాణదానం తో సమానమని అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాదులు వేయండి

## గోనెపల్లె మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ 2 వెంకటరత్నం

కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 13



చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన విద్యను అందిస్తూ గట్టి పునాదులు వేయాలని కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్ర వెంకటరత్నం కోరారు. శనివారం ఆయన మండలంలోని గోనెపల్లె మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డు తనిఖీ చేశారు .ఆ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి సబ్జెక్టు పరంగా వారికి ప్రశ్నలు వేసి సమాధానం స్వీకరించారు. కొందరి విద్యార్థులతో పాఠాలు చదివించి తప్పులను సరిదిద్దారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి వాటిలోని తప్పు ఒప్పులను గమనించి విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు .అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుంచే క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయు లపై ఆధారపడి ఉన్నదనే వాస్తవాన్ని ఉపాధ్యాయులు గుర్తిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాదులు వేయాలని కోరారు. అనంతరం ఆ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులకు, కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి సుచి గల నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. ఆ కార్యక్రమంలో సి అర్ పి ఆదినారాయణ ,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ ఎమీమా పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 13

గిద్దలూరు పట్టణం, కొంగళవీడు రోడ్డులోని శ్రీ ఈశ్వరమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం – ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను స్థానిక నాయకులు పూలమాల శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, లోక్కు రమేష్, టీడీపీ నాయకులు వేములపాటి చంటి, బోయిలపల్లి కిషోర్, మండ్ల శ్రీను, కమలపాటి చంద్రమోహన్, చిలకల రమణ, ఆలయ నిర్వాహకురాలు నారాయణమ్మ తదితరులు పాల్గోన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## కొత్తకోట పంచాయతీలో రూ. 6 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్13

గ్రామాల్లో అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం కొత్తకోట పంచాయతీలో రూ. 6,03,47,000 ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో రూ. 5 కోట్ల 13 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ షెడ్లను, రూ. 43. 60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ. 20.80 లక్షలతో విలేజ్ హెల్త్ కేర్ సెంటర్ ను, కొత్తకోట పంచాయతీలో రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. సచివాలయ భవనంలో స్థానిక సర్పంచ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి చేయాలంటే పంచాయతీ నిధులు ఒక్క రూపాయి కూడా ఉండేవి కాదని, గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, జిల్లా డ్వామా పీడీ జోసఫ్ కుమార్, అడిషనల్ పీడీ హనుమంతరావు, ఎంపీడీఓ సీతారామయ్య, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పాయ్ విగ్రహ ఆవిష్కరణ కు బిజెపి నాయకులు తరలి రావాలి

## బీజేపీ నాయకుడు అప్పీశెట్టి

ఒంగోలు, పెన్ పవర్, డిసెంబర్ 13

అటల్ మోడీ సుపరిపాలన బస్సు యాత్రలో భాగంగా ఈ నెల 15 వ తేదీన ఒంగోలు పట్టణము లో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహ ఏర్పాటు ఉందని బీజేపీ నాయకులు కార్యకర్తలు ఒంగోలు తరలి వచ్చి ఈ కార్య క్రమం విజయవంతం చేయాలని బిజెపి నాయకులు అప్పీశెట్టి ఉదయశంకర్ కోరారు.



